తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
15- జనవరి
2026
సంపుటి 100
సంచిక 70
వెల రూ. 500

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna



తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460



https://epaper.tharangalu.in

జాతీయ దిన ప్రతిక

RNI. TELTEL / 2022 / 83463

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
15- జనవరి
2026
సంపుటి 100
సంచిక 70
వెల రూ. 500

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna




రైలుపై కూలిన క్రేన్..

## 22 మంది మృతి

- థయ్‌లాండ్‌లో ఘోర రైలు ప్రమాదం సంభవించింది
- రైలుపై నిర్మాణంలో ఉన్న క్రేన్ కూలడంతో ఘటన
- ప్రమాదంలో 22 మంది మృతి, 30 మందికి పైగా గాయాలు
- హైస్పీడ్ రైలు ప్రాజెక్టు పనుల సమయంలో దుర్ఘటన
- ప్రమాదంపై థయ్‌లాండ్ ప్రభుత్వం విచారణకు ఆదేశం

3లో..

తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా

## భోగి వేడుకలు



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో భోగి వేడుకలు ఘనంగా జరుగుతు న్నాయి. మూడు రోజుల పంటల పండుగ సంక్రాంతి, తెలంగాణలో బుధవారం 'భోగి'తో ప్రారంభమైంది. పండుగలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా తెల్లవారుజామున భోగి మంటలు వెలిగించారు.

వివరాలు 3లో..



ప్రపంచ స్థాయి

# పండుగ పొంగల్

**ఢిల్లీలోని కేంద్ర మంత్రి మురుగన్ ఇంట పొంగల్ వేడుకల్లో ప్రధాని మోదీ**
**స్వయంగా పొంగలి వండి సందడి చేసిన ప్రధాని**

న్యూఢిల్లీ, జనవరి 14:
ఒకప్పుడు భారతీయ సంస్కృతిలో అంతర్భాగమైన పొంగల్ నేడు అంతర్జాతీయ పండుగగా అవతరించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. నూఢిల్లీలోని కేంద్ర మంత్రి ఎల్.మురుగన్ నివాసంలో బుధవారం జరిగిన పొంగల్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కట్టెల పొయ్యిపై పొంగలి వండి అందరినీ ఆశ్చర్యపరిచారు. తర్వాత గోవులకు ఆహారం తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రకృతికి, సూర్యభగవానుడికి కృతజ్ఞతలు తెలుపుకోవడమే పండుగ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. తమిళుల సంస్కృతి, జీవనశైలి, ప్రకృతితో వారికన్న అనుబంధానికి ప్రతీక పొంగల్ అని అభివర్ణించారు.పండుగ కేవలం ఒక్క తమిళనాడుకే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళ సోదర సోదరీమణులు ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రపంచంలోనే అతి పురాతనమైన భాష తమిళం అని గుర్తుచేశారు. తమిళ సంస్కృతిని ప్రేమించే వారిలో తాను కూడా ఒకడినని గర్వంగా ప్రకటించారు. గంగైకొండ చోళపురం ఆలయ సందర్శన జీవితంలో మరచిపోలేని అనుభవమని పేర్కొన్నారు. రామేశ్వరంలో పంబన్ వంతెన ప్రారంభోత్సవం కూడా గొప్ప సందర్భమని అభివర్ణించారు. తమిళనాడుకు చెందిన రైతులు ప్రకృతి సేద్యంలో ఇతర రాష్ట్రాల కంటే

వివరాలు 3లో..

# ఎన్టీవీ ఆఫీస్‌పై సిట్

- మంత్రి, మహిళా ఐఏఎస్ కథనాలపై దర్యాప్తు వేగవంతం
- సోదాలు ముమ్మరం.. ముగ్గురు జర్నలిస్టుల అరెస్ట్
- అజ్ఞాతంలోకి ఛానల్ ఛైర్మన్ నరేంద్ర చౌదరి, సీఈవో రాజశేఖర్
- అందుకే ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్నాం
- సీపీ సజ్జనార్ వ్యాఖ్యలు





హైదరాబాద్ జనవరి 14 తరంగాలు:
రాష్ట్రంలో సంచలనం సృష్టి ంచిన మంత్రి, మహిళా ఐఏఎస్ అధికారికి సం బంధించిన వివాదాస్పద కథనాల కేసులో సిట్ దర్యాప్తు వేగవంతం చేసింది. కథనాలను ప్రసారం చేసిన

వివరాలు 3లో..

# బరి' తెగించారు!

- జోరుగా కోడి పందేలు
- పలు చోట్ల ప్రారంభించిన ప్రజాప్రతినిధులు
- -- తొలిరోజు చేతులు మారిన రూ.150 కోట్లు



3లో..

మున్సిపల్ ఎన్నికలకు

# సన్నాహాలు





**కారును పోలిన గుర్తులు అనేకం**

హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం పురపాలక శాఖ రిజర్వేషన్ల కసరత్తు ప్రారంభించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా స్థానాల సంఖ్య ఖరారు చేసింది. 121 మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్ల సంఖ్యను ఖరారు చేసింది. మున్సిపాలిటీల్లో జనరల్ 30, జనరల్ మహిళ 31, ఎస్టీ జనరల్ 3, ఎస్టీ మహిళ 2, ఎస్సీ జనరల్ 9, ఎస్సీ మహిళ 8, బీసీ జనరల్ 19, బీసీ మహిళలకు 19 స్థానాలను కేటాయిస్తున్నారు.పది కార్పొరేషన్లలో జనరల్ 1, జనరల్ మహిళ 4, బీసీ జనరల్ 2, ఎస్సీ 1, ఎస్టీ 1, బీసీ మహిళలకు 1 స్థానాలను కేటాయి స్తున్నారు. ఈ నెల 17న రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. 2011

వివరాలు 3లో..

# జర్నలిస్టుల అక్రమ వసూళ్లు

- నిజామాబాద్ సీపీ ఆఫీసు పేరిట కాలేజీ యాజమాన్యానికి బెదిరింపులు
- పదిమందిపై కేసు నమోదు




3లో..

రాష్ట్రంలో

# అరాచక పాలన

**మండిపడ్డ మాజీ మంత్రి హరీశ్‌రావు**



3లో..

మేడారం పనులు

# నత్తనడకన!

- ఆశయం అద్భుతం.. ఆచరణ అంతంతే!
- జాతర పనులు పూర్తయ్యేదెన్నడు?
- భక్తుల ఆగ్రహం
- 28 నుంచి మహాజాతర

మేడారం, జనవరి 14 తరంగాలు:
మేడారం మహా జాతర సమగ్ర అభివృద్ధి కోసం స్వయంగా మేడారం వచ్చిన

వివరాలు 3లో..



కాళేశ్వరం మూడో టీఎంసీ

# పనులు వినియోగించుకుందాం

- తుమ్మిడిహెట్టి-సుందిళ్ల అనుసంధానంతో బహుళ ప్రయోజనాలు
- హైదరాబాద్‌కు వాటర్‌గ్రిడ్.. మల్లన్నసాగర్‌లో నీటి నిల్వపై దృష్టి
- బృహత్తర ప్రణాళిక దిశగా అడుగులు
- నీటిపారుదల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం



3లో..

తరంగాలు
జాతీయ దిన పత్రిక
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463



# కాళేశ్వరం మూడో టీఎంసీ పనులు వినియోగించుకుందాం

హైదరాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతల్లో భాగంగా మూడో టీఎంసీ కోసం చేపట్టిన పనులను వినియోగించుకోవడంపై ప్రభుత్వం దృష్టిసారించింది. గోదావరి నుంచి మేడిగడ్డ ద్వారా మిడ్‌మానేరు వరకు మొదట రోజుకు రెండు టీఎంసీల నీటిని తరలించేలా గత ప్రభుత్వం నిర్మాణాలు చేసింది. తదుపరి మరో టీఎంసీ కూడా తరలించేలా పనులు చేపట్టింది. మూడో టీఎంసీకి దాదాపు రూ.34 వేల కోట్ల అంచనాలతో నిర్మాణాలు చేపట్టగా.. సుమారు రూ.18,000 కోట్ల పనులు పూర్తయ్యాయి. ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతల పథకంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పనులను.. ప్రస్తుతం తిరిగి వినియోగంలోకి తేవాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా తుమ్మిడహెట్టి నుంచి సుందిళ్లకు ఎత్తిపోయడానికి ప్రభుత్వం డీపీఆర్ రూపకల్పనకు ఉత్తర్వులు జారీచేసింది. అయితే సుందిళ్లకు వచ్చే ఈ జలాలను ఎల్లంపల్లి, మధ్యమానేరు ద్వారా మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లకు వేగంగా తరలించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఈ క్రమంలో గతంలో చేపట్టిన మూడో టీఎంసీ పనులను వినియోగంలోకి తేవాలని ఆలోచన చేస్తోంది. ఇప్పటికే చేసిన ఖర్చు ఎంత? పూర్తిస్థాయిలో పనులు అందుబాటులోకి రావాలంటే ఇంకా ఎంత ఖర్చు పెట్టాలి? అనే దానిపై పూర్తిస్థాయి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తాజాగా నీటి పారుదల శాఖను ఆదేశించినట్లు తెలిసింది. రాజధాని అవసరాలు తీర్చేలా.హైదరాబాద్ నగరం విస్తరిస్తుండగా.. పారిశ్రామిక, తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం భవిష్యత్తు ప్రణాళికలు రచిస్తోంది. ఇప్పటికే మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లకు నీటిని తరలించేందుకు పనులు చేపడుతున్నారు. దీంతోపాటు హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉన్న మల్లన్నసాగర్‌లో పెద్దఎత్తున నీటి నిల్వకు అవకాశం ఉండడంతో దాన్ని ఎందుకు వినియోగించుకోవద్దనే ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. తుమ్మిడిహెట్టి నుంచి సుందిళ్లకు.. అక్కడి నుంచి మల్లన్నసాగర్‌కు నీటిని సరఫరా చేసి.. భవిష్యత్తు అవసరాలకు నీటి నిల్వలు ఉండేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని భావిస్తోంది. హైదరాబాద్ నగరానికి పవర్ గ్రిడ్ మాదిరి.. వాటర్ గ్రిడ్ ఒకటి ఉంటే బాగుంటుందని సీఎం సూచించినట్లు తెలిసింది. మూడో టీఎంసీ పనులు.. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ జలాశయాల్లో నీటినిల్వకు ఉన్న అవకాశాలు.. హైదరాబాద్‌కు ఆ నీటి తరలింపు.. వీటన్నింటిపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి.. నీటిపారుదల శాఖను ఆదేశించినట్లు సమాచారం. ఈ నెలాఖరులోగా వాటర్ గ్రిడ్‌కుసంబంధించి ప్రతిపాదనలతో రావాలని నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను సీఎం ఆదేశించినట్లు తెలిసింది. పునరుద్ధరణ సరిగా చేయకుంటే ప్రభుత్వానికి తలపోటుకాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులు చక్కగా చేయకుంటే.. ప్రభుత్వానికి తలనొప్పి వచ్చే అవకాశాలు ఉంటాయని సీఎం అభిప్రాయపడినట్లు తెలిసింది. భారాస ప్రభుత్వంలో 2023లో కుంగుబాటు, ఇతర లోపాలతో బయటపడ్డ 3 బ్యారేజీలను జాగ్రత్తగా వినియోగంలోకి తేవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నట్లు సమాచారం. డిజైనర్ సంస్థను నీటిపారుదల శాఖ ఎంపిక చేస్తోంది. ఈ విషయంలో జాగ్రత్త వహించాలని, డిజైన్లను కేంద్ర జల సంఘానికి పంపించి.. పక్కాగా నిర్ధారించుకున్నాకే పనులు చేపట్టాలని సూచించినట్లు సమాచారం. లేదంటే లోపాల కారణంగా రాష్ట్ర ప్రభుత్వానికి మచ్చ వచ్చే అవకాశాలు ఉంటాయని హెచ్చరించినట్లు తెలిసింది

# ఎన్టీవీ ఆఫీస్‌పై సిట్

మొదటి పేజీ తరువాయి

ఎన్టీవీలో ఆఫీసులో బుధవా రం సిట్ సోదాలు చేసి, ముగ్గురు జర్నలిస్టుల ను అదుపులోకి తీసుకున్నది. ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్‌ను మంగళవారం అర్ధరాత్రి శంషాబాద్ విమానాశ్రయంలో అదుపు లోకి తీసుకున్నారు. ఆయనతో పాటు మరో ఇద్దరు రిపోర్టర్లు పరిపూర్ణా చారి, సుధీర్‌ను అరెస్ట్ చేశారు. ఛానల్ ఛైర్మన్ నరేంద్ర చౌదరి, సీఈవో రాజశేఖర్ అజ్ఞాతంలోకి వెళ్లారు.బుధవారం మధ్యాహ్నం జూబ్లీహిల్స్‌లోని ఎన్టీవీ కార్యాలయంలో సిట్ అధికారులు జరిపిన సోదాలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. ముందస్తు నోటీసులు లేకుండా పోలీసులు ఆఫీసులోకి చొచ్చుకువెళ్లడం కలకలం రేపింది. బుధవారం మధ్యాహ్నం సిట్ బృందం ఎన్టీవీ కార్యాలయానికి చేరుకుంది. సెక్యూరిటీ సిబ్బం దిని పక్కకు నెట్టి నేరుగా లోపలికి వెళ్లే ప్రయ త్నం చేశారుసెర్చ్ వారెంట్ ఉందా అని సిబ్బ ంది ప్రశ్నించగా.. పోలీసులకు, ఛానల్ సిబ్బందికి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. వారెంట్ లేకుండా సోదాలు ఎలా నిర్వహిస్తారని సిబ్బంది నిలదీయడంతో వాతావరణం వేడెక్కింది. ఎడిటర్ ఎవరు? ఆయన క్యాబిన్ ఎక్కడ అంటూ పోలీసులు ఆరా తీశారని, సహకరించకపోతే ఛానల్ ప్రసారాలకు కీలకమైన సర్వర్ రూమ్‌ను సీజ్ చేస్తామంటూ బెది రించారని ఎన్టీవీ సిబ్బంది ఆరోపిస్తున్నారు.

బ్యాంకాక్ వెళ్తుండగా అరెస్ట్..ఎన్టీవీ ఛానల్ సీనియర్ జర్నలిస్ట్, ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్‌ను పోలీసులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మంగళవారం అర్ధరా త్రి అదుపులోకి తీసుకున్నారు. దొంతు రమే ష్ తన కుటుంబ సభ్యులతో కలిసి విహార యాత్ర కోసం బ్యాంకాక్ వెళ్లేందుకు శంషాబా ద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. సమాచారం అందుకున్న సీసీఎస్ పోలీసులు అక్కడికి చేరుకుని, ఇమ్మిగ్రేషన్ చెక్ పూర్తయ్యేలోపే ఆయ న్ను అదుపులోకి తీసుకున్నారు. కుటుంబం కళ్లెదుటే ఆయన్ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.విదేశాలకు వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా లుక్ అవుట్ నోటీసు లు ఏమైనా జారీ చేశారా అన్నది తెలియాల్సి ఉంది. దొంతు రమేష్‌తో పాటే ఇదే కేసుకు సంబంధించి ఎన్టీవీకి చెందిన మరో ఇద్దరు రిపోర్టర్లు పరిపూర్ణా చారి, సుధీర్‌లను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. సీసీఎస్ లో ముగ్గురు జర్నలిస్టులను విచారించి అనంతరం ఒకరిని విడుదల చేశారు. దొంతు రమేష్, సుధీర్‌ను కింగ్ కోఠిలోని ప్రభుత్వ హస్పిటల్లో వైద్య పరీక్షల అనంతరం మెజిస్ట్రేట్ వద్దకు హాజరుపరిచేందకు తరలించారు. అజ్ఞాతంలో యాజమాన్యం..ఇదిలా ఉండగా, అరెస్టుల పర్వం కొనసాగుతుండటంతో ఎన్టీవీ యాజమాన్యం అప్రమత్తమైనట్లు సమాచారం. ఛానల్ చైర్మన్ నరేంద్ర చౌదరి, సీఈవో రాజశేఖర్ ప్రస్తుతం అందుబాటులో లేరని, అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. మరోవైపు సిట్ బృందాలు వారి కోసం గాలిస్తున్నట్లు సమాచారం. డీజీపీసోషల్ మీడియా ముసుగులో ఇష్టారాజ్యంగా వ్యవహరించే వారికి డీజీపీ శివధర్‌రెడ్డి గతంలో ఇచ్చిన హెచ్చరికలు ఇప్పుడు అక్షర సత్యాలవుతున్నాయి. బాధ్యతలు స్వీకరించిన తొలి నాడే ఆయన సోషల్ మీడియా తీరుపై సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. భావప్రకటనా స్వేచ్ఛ పేరుతో వ్యక్తిత్వ హననానికి పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. తాజాగా లేడీ ఐఏఎస్, సీఎం రేవంత్ రెడ్డి మార్ఫింగ్ కేసుల్లో సిట్ ఏర్పాటు, ఇప్పుడు చేతల్లో చూపిస్తున్నారని అర్థమవుతోంది. మహిళా ఐఏఎస్ అధికారిపై అసత్య ప్రచారాలు, సీఎం ఫొటోల మార్ఫింగ్ కేసులో ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టుపై వస్తున్న విమర్శ లను సిట్ సీపీ, హైదరాబాద్ సీపీ సజ్జనార్ తిప్పికొట్టారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మహిళా ఐఏఎస్ అధికారిపై వ్యక్తిగత దాడులు చేయడం అమానవీయమని సీపీ ఆవేదన వ్యక్తం చేశారు. మీడియారోడ్డుకీడ్చడం చట్టపరంగానే తాము చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో కక్ష సాధింపు ఏమీ లేదని స్పష్టం చేశారనోటీసులు ఇవ్వకుండానే అరెస్టులు చేశారన్న విమర్శలపై సీపీ ఘాటుగా స్పందించారు.

## రాష్ట్రంలో అరాచక పాలన

జహీరాబాద్, జహీరాబాద్ : సీఎం రేవం త్‌రెడ్డి గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని.. వాటిపై ప్రశ్నించే ప్రతిపక్షాలు, మీడియాపై అక్రమ కేసులు బనాయిస్తూ అరాచక పాలన సాగిస్తున్నారని మాజీమంత్రి, భారాస డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు మండిపడ్డారు. బుధ వారం సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేలు కె.మాణిక్‌రావు, చింతా ప్రభాక ర్‌లతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సంక్రాంతిలోపు పూర్తిస్థాయిలో రైతు భరోసా వేస్తారని ఆశించిన రైతులకు నిరాశే మిగిలిందన్నారు. కేసీఆర్ వివిధ పథకాల డబ్బులను రైతుల ఖాతాల్లో వేస్తే, రేవంత్‌రెడ్డి ప్రజల ఖాతాల్లో నుంచి డబ్బులు కాజేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలిస్తానని ప్రకటించి.. ఇప్పటికీ మూడు క్యాలెండర్లు మారినా ఉద్యోగ క్యాలెండర్లు మాత్రం రూపొందించలేదని దుయ్యబట్టారు. ఎన్నికలప్పుడే పథకాలు పంపిణీ చేస్తూ 'బాతోం మే ఝూటా (మాటల్లో అబద్ధాలు).. కామోం మే లూటా (పనుల్లో దోపిడీ)' అన్నట్లు ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలు, జర్నలిస్టులపై రాత్రికి రాత్రే కేసులు బనాయిస్తూ అరాచకాలకు తెరలేపారని ఆరోపించారు. విధులు సరిగా నిర్వర్తించని సీపీ సజ్జనార్, డీజీపీలు కాంగ్రెస్ కండువాలు కప్పుకోవాలని విమర్శించారు. డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఎం.శివకుమార్, బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ దేవీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయి పండుగ పొంగల్

మొదటి పేజీ తరువాయి

ముందంజలో ఉన్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని దేశవ్యాప్తంగా ఉన్న రైతులు ప్రకృతి సేద్యాన్ని అవలంబించాలని పిలుపునిచ్చారు. నేతల సారవంతం కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంటుందన్నారు.రైతులే సమాజానికి మూలస్తంభాలని ప్రధాని అభివర్ణించారు. దేశ నిర్మాణంలో అన్నదాతల కృషి వెలకట్టలేనిదని ప్రశంసించారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో రైతులు కీలక భాగస్వాములుగా ఉన్నారని చెప్పారు. వ్యవసాయ రంగంలో యువత ప్రవేశించడం శుభపరిణామమని పేర్కొన్నారు. ముఖ్యంగా తమిళనాడులో యువత సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలను వదిలి మరీ ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లడం దేశానికే గర్వకారణమని వ్యాఖ్యానించారు. వేడుకల్లో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడుతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారుఈ పండుగ అన్నదాతలది! తెలుగు రాష్ట్రాల ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ఎక్స్ వేదికగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ పేర్లతో రకరకాల సంప్రదాయాలతో ఈ పండగను జరుపుకున్నా అందరినీ కలిపి ఉంచే ఆత్మీయత, ఆనందం మాత్రం ఒక్కటేనన్నారు. ముఖ్యంగా ఈ పండుగ మన అన్నదాతలదని, నిరంతరం శ్రమిస్తూ దేశానికి అన్నం పెట్టే మన రైతు సోదరులకు కృతజ్ఞతలని మోదీ పేర్కొన్నారు. ఈ మకర సంక్రాంతి అందరి జీవితాల్లో కొత్త ఆత్మవిశ్వాసాని నింపాలని, ఎల్లప్పుడూ సానుకూలతతో, ప్రకాశవంతంగా

## తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా భోగి వేడుకలు

మొదటి పేజీ తరువాయి

కుటుంబసభ్యులు, బంధువులతో కలిసి చిన్నారులు భోగిమంటలు వేశారు. ఈ మూడు రోజుల పండుగను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో భోగి, మకర సంక్రాంతి, కనుమ పేర్లతో జరుపుకుంటారు. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ(వశ్రీఖఅష్ముఖు +శీజవతీఅశీతీ జీఅంష్రఅబ ఇవజ ఋతీఋ), ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఇతర నాయకులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి ముగ్గులతో అలరారుతున్న తెలుగు లోగిళ్లలో భోగి పండుగ జరుపుకుంటున్న తెలుగు ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు నాయ్డు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేదీప్యమానంగా వెలిగే భోగి మంటలు మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని మనసారా ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. ఆశావహ దృక్పథంతో సాగే మీ ఆలోచనలు సాకారం కావాలని... అందుకు మీకు అండగా ఉంటానని ఈ సందర్భంగా చంద్రబాబు తెలియజేశారు.

# మేడారం పనులు నత్తనడకన!

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాస్టర్ ప్లాన్ ప్రకటించారు. గత ఏడాది ఆదివాసీ పూజారులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, పెద్దలతో చర్చించి శాశ్వత ప్రాతిప దికన మేడారం అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు గత ఏడాది సెప్టెంబర్‌లో మేడారం మాస్టర్ ప్లాన్ రూపొందించారు. 101 కోట్ల రూపాయలతో సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని రాతి ప్రాకారాలతో పునరుద్ధరించాలని నిర్ణయించారఅలాగే 150 కోట్ల రూపాయలతో శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులను నిర్వహించడానికి కేటాయించాలని తీర్మానించారు. 100 రోజుల్లో మేడా రం మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి పనులు, గద్దెల పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని గడువు నిర్ణయించారు. ఆ మేరకు గత ఏడాది సెప్టెంబర్ 5న ప్రభుత్వం నిధులు విడుదల చేస్తూ పను లు చేపట్టడానికి అధికారులకు ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మేడారం వచ్చి మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రణాళికను ప్రకటించారు.200 ఏళ్ల వరకు చెక్కుచెదరకుండా.శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా మాస్టర్ ప్లాన్ రూపొందించారు. పూర్తిగా రాతి శిలలతో, ఆదివాసీ గిరిజన సంస్కృ తి సంప్రదాయాలకు అనుగుణంగా భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచే విధంగా చేపట్టారు. 200 ఏండ్ల వరకు చెక్కుచెదరకుండా ఉండేందుకు రాతి ప్రాకారాలను నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకోసం గతంలో సమ్మక్క సారలమ్మ జాతర గద్దెల ప్రాంగణంలో పలు నిర్మాణాలను తొలగించారు. గద్దెల ప్రాంగణాన్ని విస్తరించి, ఒకేసారి పదివేల మంది భక్తులు వనదేవతలను దర్శించుకుని బయటకు వెళ్లే విధంగా సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలను ఒకే వరుసక్రమంలో ఏర్పాటు చేయతలపెట్టారుఅలాగే నలుగురి గద్దెల ప్రాంగణాల ను రాతి శిలలతో ఆదివాసి గిరిజన సంస్కృ తి సంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా చెక్కడాలతో నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అలాగే గద్దెల ప్రాంగణాన్ని విస్తరించి రాతి ప్రాకారాలు ఏర్పాటు చేయతలపెట్టారు. దీనితోపాటు మేడారం నలువైపులా రహదా రులను నాలుగు లైన్ల రహదారులుగా విస్తరించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు. జంపన్న వాగులో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే విధంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.గడువు కాలం పెంపు.అయితే, అభివృద్ధి పనులన్నీ వంద రోజుల్లో అంటే 2026 జనవరి 5 వరకు పూర్తిచేయాలని గడువు పెట్టారు. ఆ తర్వాత జనవరి 12, ఇప్పుడు తాజాగా జనవరి 18 లోపు పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా మేడారం పనులను ప్రారంభించాలని నిర్ణయించారు. అయితే నేటికీ 101 కోట్ల రూపాయలతో చేపట్టిన గద్దెల ప్రాంగణం పనులు కొనసాగుతూనే ఉన్నాయి. గద్దెల ప్రాంగణంలో ఐదు శిలా ప్రాకారాలతో కూడిన ద్వారాల పనులు అసంపూర్తిగా ఉన్నాయి. పలుచోట్ల చెక్కడాలు పూర్తికాలేదు. ఫ్లోరింగ్ పనులు 20 శాతానికి పైగా మిగిలి ఉన్నాయి. అలాగే రాతి ప్రాకారాల చుట్టూ ఇత్తడి గ్రిల్స్ ఏర్పాటూ కొనసాగుతూనే ఉంది.లైటింగ్, ఇతర సుందరీకరణ పనులు ఇప్పుడిప్పుడే మొదలెట్టారు. ప్రధాన ద్వారం నుంచి గద్దెల ప్రాంగణం వరకు సిమెంట్ రెండు పనులు నిర్వహిస్తున్నారు. పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలపై ప్రతిష్ఠాపన పనులు పూర్తికాగా సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణ అభివృద్ధి పనులు ఈ నెల 14 తర్వాత పూర్తి చేయాల్సిన పరిస్థితి ఉంది. ప్రధాన ద్వారం మొదలుకొని భక్తుల ఎగ్జిట్ ద్వారాల పైన సిమెంటు దిమ్మెలు ఏర్పాటు చేసి వాటిపైన రాతి ప్రాకారాలు ఇంకా ఏర్పాటు చేయాల్సి ఉంది. క్యూలైన్ల పైన కొత్తగా షెడ్ల నిర్మాణం ఇప్పుడే మొదలు పెట్టారు. క్యూలైన్లను ఒకవైపు పూర్తి చేయగా మరోవైపు పనులు కొనసాగిస్తున్నారుఇక మేడారం నలువైపులా సిమెంటు రోడ్ల పనులు పూర్తిస్థాయిలో చేయలేదు. డివైడర్ల నిర్మాణం ఇంకా చేపట్టలేదు. అలాగే స్తూపం నుంచి కొత్తూరు వరకు నాలుగు లైన్ల సిమెంటు రోడ్డు పనులు ఒకవైపు పూర్తికాగా మరోవైపు జరుగుతున్నాయి. రెడ్డిగూడెం నుంచి.. ఇంగ్లిష్ మీడియం స్కూల్ నుంచి గద్దెల ప్రాంగణం వరకు రోడ్ల నిర్మాణం, సైడ్ కాలువల నిర్మాణం పనులు జరుగుతూనే ఉన్నాయి. ఇక జంపన్న వాగులో పూర్తిస్థాయిలో ఇసుక లెవలింగ్ చేయలేదు.అభివృద్ధికి చేపట్టిన పనులు.. నిధుల కేటాయింపుగద్దెల ప్రాంగణం అభివృద్ధి: రూ.55 కోట్ల నుంచి రూ.60 కోటు(పనులు: సమ్మక్క సారలమ్మ గద్దెల పునరుద్ధరణ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెల సమగ్ర అభివృద్ధి, రాతి ఫ్లోరింగ్, క్యూలైన్లు, దర్శన ప్రాంగణం విస్తరణ)ఆదివాసీ చరిత్రను ప్రతిబింబించే రాతి శిల్పాలు, గోడ చిత్రాలు, శిలా కళాకృతులు, గద్దెల చుట్టూ కళాత్మక డిజైన్)జంపన్నవాగు అభివృద్ధి: రూ. 35 కోట్ల నుంచి రూ.40 కోటు ఘాట్ల నిర్మాణం, భద్రతా గోడలు, వరద నియంత్రణ, పరిసరాల సుందరీకరణ భక్తుల మౌలిక సదుపాయాలు: కోట్ల నుంచి రూ.55 కోట ప్రధాన రోడ్ల విస్తరణ, ప్రవేశ నిష్క్రమణ మార్గాల అభివృద్ధి, పార్కింగ్ స్థలాల ఏర్పాటువిద్యుత్, భద్రత, అత్యవసర సేవలు: రూ.10 కోట్ల నుంచి రూ.15 కోటు విద్యుత్ లైటింగ్, సీసీ కెమెరాలు, అగ్నిమాపక, వైద్య సేవల మౌలిక వసతులుమొత్తం మాస్టర్ ప్లాన్ వ్యయం: సుమారు రూ.230 కోట్ల నుంచి రూ.240 కోట్లుకొనసాగుతున్న పనులు.. మేడారం జాతర సందర్భంగా భక్తులు ఎక్కువగా విడిది చేసే రెడ్డిగూడెం, మేడారం, కన్నేపల్లి, కొత్తూరు, నార్లాపూర్, చింతల్, ఏలుబాక, కొంగల మడుగు, ఊరట్టమ్, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో భక్తులకు స్నాన ఘట్టాలు, తాగునీటి వసతి, వ్యక్తిగత మరుగుదొడ్ల ఏర్పాటు, పార్కింగ్ బ్లాక్ ల కేటాయింపు పనులు కొనసాగుతున్నాయి. చిలకల గట్టు నుంచి మేడారం గద్దెల ప్రాంగణం వరకు మళ్లీ కొత్తగా సిమెంట్ రోడ్డు పనులను చేపడుతున్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సన్నాహాలు

మొదటి పేజీ తరువాయి

జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ, ఎస్టీ స్థానాల కేటాయింపు.. డెడికేటెడ్ నివేదిక ఆధారంగా బీసీ స్థానాల సంఖ్య కేటాయింపు జరుగుతోంది.త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు జిల్లాల అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తున్నది. తుది ఓటర్ల జాబితా ను, పోలింగ్ భూత్ ల వివరాలను ఇప్పటికే వెల్లడించారు. ఈ నెల16న ఫొటోలతో కూడిన ఓటర్ల జాబితాను వెలువరిం చనున్నారు. ఈ తంతు పూ ర్తయిన తర్వాత రిజర్వేషన్ల ప్రక్రియను చేపట్టనున్నారు. ఆ తర్వాత ఎన్నికల షెడ్యూల్ సంక్రాంతి పండుగ తర్వాత విడుదలయ్యే సూచనలు కనబడుతున్నాయి. షెడ్యూల్ వి డుదలకు ముందే అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది.కరింనగర్ జిల్లాలో కరింనగర్ కార్పొరేషన్, హుజురాబాద్, జ మ్మికుంటా, చొప్పదండి మున్సిపాలిటీ లు, పెద్దపల్లి జిల్లాలో రామగుండం కార్పొరేషన్, పెద్దపల్లి, మంథని, సుల్తానా బాద్ మున్సిపాలిటీలు ఉన్నాయి.జగిత్యాల జిల్లాలో జగి త్యాల, మెట్పల్లి, కోరుట్ల, ధర్మపురి, రాయికల్, రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల, వే ములవాడ మున్సిపాలిటీలు ఉన్నాయి. గ తంలో నిర్వహించిన ఎన్నికల సందర్భంగా ఎక్కడైతే పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారో, అక్కడే ఈ ఎన్నికల్లో కూడా ఏర్పాటు కు సి ద్ధం అవుతున్నారు.. ఆ స్టేషన్ల స్థితిగతులు, వసతుల గురించి ఆరా తీస్తున్నారు. ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు మేడారం స మ్మక్క సారలమ్మ జాతర ఉన్న నేపథ్యంలో అనుబంధంగా ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాల్లో జాతరలు జరగనున్నాయి. ఈ జాతరలకు వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాల్సి ఉన్నందున .గుర్తులు ఖరారుమున్సిపల్ ఎన్నికలు పార్టీల గుర్తులపైనే జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా పార్టీల గుర్తులతోపాటు రిజిష్టర్డ్ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల కోసం జాతీయ గుర్తింపు పొందిన పార్టీల్లో అమ్ ఆద్మీ పార్టీ గుర్తు చీపురు, బహుజన సమాజ్ వాది పార్టీ ఏనుగు, భారతీయ జనతా పార్టీ కమలం, సీపీఐ గుర్తు సుత్తె కొడవలి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం, రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీల్లో ఏఐఎంఐఎం పార్టీ గాలిపటం, భారత రాష్ట్ర సమితి గుర్తు కారు, తెలుగుదేశం పార్టీ సైకిల్, వైఎస్ఆర్సీపీ గుర్తు సీలింగ్ ఫ్యాన్ పంఖా, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తు సిం హం, సీపీఎం గుర్తు కంకి కొడవలి, జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసు, ఇండియన్ యూని యన్ ముస్లిం లీగ్ పార్టీ గుర్తు నిచ్చెన. ఇవేగాకుండా రిజిష్టర్డు పార్టీలు ఉన్నాయి.

## రైలుపై కూలిన క్రేన్.. 22 మంది మృతి

బ్యాంకాక్: థయ్‌లాండ్‌లోని ఈశాన్య ప్రాంతంలో బుధవారం ఒక నిర్మాణ క్రేన్ రైలు బోగీలపై పడటంతో రైలు పట్టాలు తప్పింది. ఈ ఘటనలో కనీసం 22 మంది మరణించగా, సుమారు 80 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. బుధవారం ఉదయం బ్యాంకాక్‌కు ఈశాన్యంగా 230 కిలోమీటర్ల (143 మైళ్లు) దూరంలో ఉన్న నఖోన్ రాట్చసిమా ప్రావిన్స్‌లోని సిఖియో జిల్లాలో, రాజధాని నుండి ఉబోన్ రాట్చథని ప్రావిన్స్‌కు వెళ్తున్న ఒక రైలులో ఈ ప్రమాదం జరిగింది. శిథిలాలలో ఇంకా వెలికితీయాల్సిన మరిన్ని మృతదేహాలు ఉన్నాయని స్థానిక పోలీసులు తెలిపారు. "పంతొమ్మిది మృతదేహాలను వెలికితీశారు, కానీ క్రేన్ కదలడం ప్రారంభించినందున, రైలు బోగీలలోపల ఉన్న మరికొన్ని మృతదేహాలను ఇంకా బయటకు తీయలేకపోయాము. ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున బృందం వెనక్కి తగ్గింది," అని పోలీస్ కల్నల్ థచ్‌పోన్ చిన్నావాంగ్ ఫోన్‌లో తెలిపారు.రవాణా శాఖ మంత్రి ఫిఫాట్ రత్చకిత్‌ప్రాకర్న్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, రైలులో 195 మంది ప్రయాణికులు ఉన్నారని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని తాను ఆదేశించినట్లు తెలిపారు. క్రేన్ ఢీకొన్న మూడు బోగీలలో రెండింటిలో ఉన్నవారే మరణించారని ఆయన చెప్పారు. ఆ క్రేన్ ఒక హై-స్పీడ్ రైలు ప్రాజెక్టులో పనిచేస్తుండగా కూలిపోయి, అటుగా వెళు న్న రైలును ఢీకొట్టింది. దీనివల్ల రైలు పట్టాలు తప్పి, కొద్దిసేపు మంటలు చెలరేగాయి. మంత్రిత్వ శాఖ షేర్ చేసిన చిత్రాలలో పొదలు పక్కన బోల్తా పడిన క్యారేజీలు, పొగలు ఎగసిపడుతుండగా అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పుతున్నట్లు చూపించాయి. థయ్‌లాండ్‌లో నిర్మాణంలో ఉన్న అనేక ప్రాజెక్టులలో ఒకటైన ఈ ఎత్తైన హై-స్పీడ్ రైలు మార్గాన్ని, ఇప్పటికే ఉన్న రైలు మార్గంపై నిర్మిస్తున్నారు.

జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

గురువారం 15 జనవరి 2026

# జర్నలిస్టుల అక్రమ వసూళ్లు

నిజామాబాద్,**జనవరి 14 తరంగాలు:**
నిజామాబాద్ సీపీ కార్యాలయం పేరిట బెదిరింపులకు పాల్పడిన జర్నలిస్టులతో పాటు పలువురిపై నగరంలోని నాలుగవ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు పోలీసులు పదిమందిపై కేసు నమోదు చేశారు. 12వ తేదీ రియాన్స్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆంధ్రజ్యోతి స్టాఫర్ రిపోర్టర్ అంజి, అక్షర వార్తాపత్రిక బ్యూరో హెడ్ విజయ్, అక్షర పత్రిక ఫోటోగ్రాఫర్ సురేష్, దివాకర్ టీవీ9 రిపోర్టర్, బతుకమ్మ రిపోర్టర్ గోపాల్‌తోపాటు గొల్లపల్లికి చెందిన రాజు గౌడ్, రవీందర్ గౌడ్, సుధా గోపాల్‌పై కేసు నమోదైంది. నిజామాబాద్ నగర శివారులోని బోర్గం ప్రాంతంలో గల రియాన్స్ హోటల్ మేనేజ్మెంట్ కళాశాల యజమాని మహేందర్. కళాశాలలో పనిచేస్తున్న అజయ్ అనే వ్యక్తిని ఇటీవల ఉద్యోగం నుంచి తొలగించారుదీంతో యజమాన్యంపై కక్ష పెంచుకున్న అజయ్.. విద్యార్థి సంఘాల నాయకులతో పాటు జర్నలిస్టులతో కలిసి కళాశాల యజమాని మహేందర్‌ను బెదిరించి వసూళ్లకు పాల్పడ్డారు.




ముందుగా ఏడు లక్షల మొత్తాన్ని అజయ్ డిమాండ్ చేయడంతో పాటు కళాశాల ఆవరణలో మద్యం సేవించి గలాటా సృష్టించాడు. ఒత్తిడికి తలొగ్గిన మహేందర్.. రూ. 7 లక్షలు అజయ్‌కు చెల్లించాడు. అలాగే గత నవంబర్ 28న అక్షర వార్తాపత్రికకు చెందిన సురేష్ అనే కెమెరామెన్ రియాన్స్ ఇనిస్టిట్యూట్‌కు వచ్చి ఫొటోలు, వీడియోలు తీశాడు. మహేందర్ ప్రశ్నించగా బ్యూరో హెడ్ విజయ్‌తో ఫోన్‌లో మాట్లాడించాడు. విద్యార్థుల ప్రవేశ కోటాను మించి అడ్మిషన్లు పరీక్షల సమయంలో మాస్క్ ఓపెనింగ్ పాల్పడుతున్నారని, దీని వల్ల సంస్థ లైసెన్సు రద్దవుతుందని విజయ్ బెదిరించి రూ.పది లక్షలు డిమాండ్ చేశాడు. ఆఖరుకు ఐదు లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అందులో ఆంధ్రజ్యోతి స్టాఫర్ అంజి, బతుకమ్మ రిపోర్టర్ గోపాల్‌కు పంపించాలని, అలాగే పోలీస్ కార్యాలయంలోని అధికారులకూ అవసరం అని విజయ్ చెప్పాడుఒప్పందం కుదిరిన మొత్తాన్ని మహేందర్ తన సోదరుడు బంటు కిషోర్ ద్వారా విజయ్, సుధాకు అందజేశాడు. డిసెంబర్ 19న ఒక విద్యార్థి సంఘానికి ప్రాతినిధ్యం వహిస్తున్న గొల్లపల్లి చెందిన రాజుగౌడ్, రవీందర్‌గౌడ్ కూడా మహేందర్‌ను బెదిరించి రూ.రెండు లక్షలు డిమాండ్ చేయడంతో మహేందర్ రూ.లక్ష చెల్లించాడు. ఈ నెల రెండవ తేదీన మాణిక్ బండారు చెందిన మొగిలి అనే మరో వ్యక్తి మహేందర్‌కు ఫోన్ చేసి రూ. 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడుదీనికి మహేందర్ నిరాకరించాడు. ఇదే నెల ఐదవ తేదీన టీవీ9 రిపోర్టర్ దివాకర్.. మహేందర్‌కు ఫోన్ చేసి బెదిరించాడు. విద్యాసంస్థపై మరిన్ని ఆరోపణలు చేయడమే కాకుండా.. ప్రస్తుతం తాను షిరిడీలో ఉన్నానని నిజామాబాద్‌కు వచ్చిన తర్వాత ఈ విషయమై చర్చించేందుకు తనను కలవాలని బెదిరించాడు. దీంతో మహేందర్ పోలీసులను ఆశ్రయించాడు. దీంతో పోలీసులు పదిమందిపై కేసు నమోదు చేశారు.

## కూతురు ప్రేమ పెళ్లి చేసుకుందని తల్లి ఆత్మహత్య



రాయపర్తి, జనవరి 14,తరంగాలు : కూతురు ప్రేమ పెళ్లి చేసుకుందన్న బాధతో మనస్తాపం చెందిన ఓ తల్లి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో జరిగింది. ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం రాయపర్తి మండలం ఊకల్ గ్రామానికి చెందిన నార్లపురం జయమ్మ కూతురు శిరీష ఇటీవల ప్రేమ పెళ్లి చేసుకుంది. దీంతో మనోవేదనకు గురైన శిరీష తల్లి జయమ్మ ఈనెల 11వ తేదీన గడ్డి మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం తొర్రూరు పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. బుధవారం ఆరోగ్యం విషమించడంతో జయమ్మ చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించారు. జయమ్మ కుమారుడు శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రాయపర్తి ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



డోర్నకల్ అర్బీ జనవరి 14 తరంగాలు
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ హాజరయ్యారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగను ప్రజలతో కలిసి ఘనంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు కార్యకర్తలకు నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజల జీవితాలలో భోగభాగ్యాలతో సుఖశాంతులు నిండుగా ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

బి ఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి
## 50 కేజీల బియ్యం పంపిణీ చేసిన సర్పంచ్



చెన్నారావుపేట జనవరి 14 తరంగాలు
చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలోని బి. ఆర్. ఎస్. కార్యకర్త కొయ్యడి రమేష్ అమ్మమ్మ ఇటీవల మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం కింద 50 కేజీల బియ్యం అందజేసిన ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ చిలపాక అనిత మొగిలి చెన్నారావుపేట పి.ఎ.సి.ఎస్ చైర్మన్ చింతకింది వంశీ , ఉప సర్పంచ్ మంతుర్తి అన్వేష్ , మాజీ ఎంపీటీసీ చెరుకుపల్లి విజేందర్ రెడ్డి , టి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అందే వెంకట్ రాములు , వార్డ్ సభ్యులు కొల్లూరి మల్లయ్య , పెరుమాండ్ల రఘుపతి రెడ్డి , ఎండి మదర్, ఎండి బందేలి, చిలపాక యాకయ్య, చిలపాక రవి, మంతుర్తి , వేణు గుల్లపెల్లి చిన్న సాంబయ్య, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బరి' తెగించారు!

గోదావరి: కోడిపందేలను జూదంలా ఆడవద్దంటూ ప్రభుత్వం ప్రచారం చేసినప్పటికీ ఫలితం కనిపించలేదు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో సంక్రాంతి తొలి రోజైన బుధవారం కోడి పందేల్లో నగదు ప్రవాహ కనిపించింది. సాయంత్రానికే 150 కోట్ల రూపాయల మేర చేతులు మారినట్లు సమాచారం. చాలా చోట్ల బరుల వద్దే డబ్బుల కౌంటింగ్ మిషన్లు ఏర్పాటు చేశారు. పందేలతో పాటు, గుండాట, మూడు ముక్కలాటలు కూడా జోరుగా సాగాయి. ఈ జిల్లాల్లోని ప్రతి మండలంలోనూ పదికి పైగా బరులను ఏర్పాటు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదమిరంలో అతిపెద్ద బరిని ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద ఎల్ఇడి స్క్రీన్లు, యాంకర్లతో ఎంటర్‌టైన్‌మెంట్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేశారు. ఎక్కువ పందేలు గెలిచిన వారికి పలు బహుమతులను కూడా ప్రకటించారు. కోడి పందేలతో పాటు గుండాట, మూడుముక్కలాటలు జోరుగా సాగాయి. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో తొలిరోజు 200కు పైగా బరులు ప్రారంభమైనట్లు సమాచారం. కాళ్ల మండలం పెదమిరంలో ఏర్పాటు చేసిన అతి పెద్ద బరిని స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు పుంజులను కలుపుతూ ప్రారంభించారు. ఆయనతోపాటు భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసులు, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, రాజ్యసభ సభ్యుడు బీదా మస్తానరావు, మాజీ ఎమ్మెల్యే తీగల రామకృష్ణారెడ్డి పాల్గన్నారు. సీసలి కోడిపందేల బరిని మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు తదితరులు పాల్గన్నారు. ఉంగుటూరు మండలం చేబ్రోలు, తల్లాపురం రోడ్డులో నిర్వహించిన కోడిపందేలను స్థానిక ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు తిలకించారు. నారాయణపురం వద్ద కోడిపందేలను జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తిలకించారు. మిగిలిన చోట్ల సైతం ప్రజాప్రతినిధులే పందేల నిర్వహణలో కీలకపాత్ర పోషించారు. పెద్దపెద్ద బరుల వద్ద ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. యాంకర్లతో ఎంటైర్ టైన్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహించారు. గుండాట, మూడుముక్కలాట వంటి జూద క్రీడలు విచ్చలవిడిగా కొనసాగాయి. తూర్పు గోదావరి జిల్లా కడియం మండలంలో ఏకైక బరిని ఏర్పాటు చేశారు. నిడదవోలు మండలం సింగవరం, కొవ్వూరు, గోపాలపురం, దేవరపల్లి, ఉండ్రాజవరం మండలాల్లో బరులు వద్ద జనం బారులు తీరి కనిపించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం గోడి, మామిడికుదురు మండలం పాశర్లపూడిలో భారీ బరులను ఏర్పాటు చేశారు. సఖినేటిపల్లిలో జరిగిన కోడి పందేల్లో ఆస్ట్రేలియా యువకులు ఉత్సాహంగా పాల్గన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో మాజీ ఎమ్మెల్యే వర్మ కోడి పందేలను ప్రారంభించారు. తాళ్లరేవులో ఎక్కువ పందేలు గెలిచిన వారికి ఇన్నోవా కారును బహుమతిగా ప్రకటించారు.

# బీసీ జర్నలిస్టుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

**నోటీస్ ఇవ్వకుండా అరెస్టు చేయడం దుర్మార్గం**
**ప్రభుత్వ విధానాలను మార్చుకోకపోతే..బీసీ సమాజమంతా తిరగబడుతుంది**
**అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే వదిలిపెట్టాలి**
**బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**

హన్మకొండ ప్రతినిధి, జనవరి 14,తరంగాలు : బీసీ జర్నలిస్టుల అక్రమ అరెస్టును బీసీ జేసి ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్టీవీ ఇన్ పుట్ ఎడిటర్ దొంతు రమేష్ మరియు రిపోర్టర్లు పరిపూర్ణ చారి, సుధీర్ లతో పాటు మరో జర్నలిస్ట్ కు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. మహిళ ఐఏఎస్ ను డీఫేమ్ చేసిన కేసులో మరియు మంత్రి వార్త వ్యవహారంలో బీసీ జర్నలిస్టులపై ప్రభుత్వం కక్షగట్టి అరెస్టు చేసి, ఇప్పటివరకు అరెస్టు చూపకపోవడం దేనికి సంకేతమని



ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా ఛానల్ యజమాన్యం సీఈవో పైన కూడా కేసులు పెట్టేందుకు కుట్రలు పన్నుతున్నట్లు తెలియవచ్చిందని, ప్రభుత్వానికి-ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టులపై అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలిపారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే బేషరతుగా వదిలిపెట్టాలని, ప్రభుత్వ విధానాలను మార్చుకోకపోతే బీసీ సమాజమంతా తిరగబడుతుందని హెచ్చరించారు. అక్రమ అరెస్టులు చేసిన జర్నలిస్టులపై ఇలాంటి కేసులు పెట్టకుండ వెంటనే విడుదల చెయ్యాలని ప్రభుత్వన్ని డిమాండ్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ చేశారు.

# కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయం:

**ఎస్సై మాలోత్ సురేష్**



నర్సింహులపేట, జనవరి 14 తరంగాలు
కబడ్డీ పోటీలను ప్రోత్సహిస్తూ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని ఎస్సై మాలోత్ సురేష్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం రూప్ల తండా గ్రామపంచాయతీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యం లో గ్రామస్థాయి కబడ్డీ క్రీడా టోర్నమెంట్ ను స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ , మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ.. క్రీడలు యువతలో జాతీయ భావాన్ని పెంపొందించి ఐకమత్యంతోపాటు దేహదారుఢ్యానికి దోహదపడతాయ న్నారు. క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభ,నైపుణ్యత క్రీడామేలకువలు బహిర్గతమవుతాయని చెప్పారు. విజయం ఎవరిని వరించినా పోటీలలో పాల్గొని ఆడడం గొప్ప విషయమన్నారు. సంబంధిత మంచి కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందన్నారు. క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ:కబడ్డీ టోర్నమెంట్లో యూత్ అసోసియేషన్ క్రీడాకారులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ సొంత నిధులతో స్పోర్ట్స్ టీ షర్ట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లచ్చు నాయక్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు లకావత్ సతీష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరన్న, ఉప సర్పంచ్ రాజేష్ మాజీ ఉప సర్పంచ్ నాగేష్, సురేష్, రాజేష్, టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## కడ్తాల్ మండల ప్రజలకు సంక్రాంతి, శుభాకాంక్షలు తెలియజేసిన.కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్.

కల్వకుర్తి.జనవరి 14. తరంగాలు ప్రతినిధి
కడ్తాల్ నియోజకవర్గ ప్రజలు భోగి,సంక్రాంతి, కనుమ పండుగలనుఆనందోత్సాహాలమధ్యజరుపుకోవాలని మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా ప్రజలకు ఆయన భోగి,సంక్రాంతి,కనుమశుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూసంస్కృతి-సంప్రదా యాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగవేళ తెలుగులోగిళ్లఅలనాటిఅనుభూతులకువేదికలుగామారుతా యనిఅన్నారు.ప్రతిఒక్కరూపండుగసమయానికితమస్వగ్రావ ాలు,ఇళ్లకు చేరుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారనితెలిపారుగ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకించి ఉదయాన్నే వేసే ముగ్గులు,గొబ్బెమ్మలు, అక్కడిసందడి ఎంతో ఆనందాన్ని ఇస్తుందని చెప్పారుధాన్యం ఇళ్లకు చేరే ఈ సమయంలో రైతులతో పాటు సమాజంలోని అన్నివర్గాలవారుసిరిసంపదలతో ఈ పండుగను ఘనంగా జరుపుకుంటాం ్నిపేర్కొన్నారు .గ్రామాలతో పాటుపట్టణాల్లోకూ డాభోగిమంటలు, రంగురంగులముగ్గులు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసులపాటలు,గాలిపటాల సందడి పండుగ శోభను మరింత పెంచుతాయనిఅన్నారు. ఇళ్లల్లో పిండివంటలు, పశువుల అలంకరణలతో సంక్రాంతి పండుగ ఒక ప్రత్యేక వాతావ రణాన్నిసంతరించు కుంటుందనితెలిపారుగాలి పటాలుఎగురవేసేసమ యంలోప్రత్యేక జాగ్రత్తలుతీసుకో వాలని,ఎలాంటిప్రమాదాలుజరగకుండా అప్రమత్తంగా ఉండాల నిసూచించారు.కడ్తాల్ మండలప్రజలంతా పండుగను ప్రశాంతమైన,సురక్షిత వాతావరణంలో ఆనందంగాజరుపుకోవాలని ఆయన కోరారు.

## కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

**మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్**



కల్వకుర్తి జనవరి14 తరంగాలు ప్రతినిధి
కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ 21 వార్డులో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ 20వ వార్డ్ మాజీ కౌన్సిలర్లు పద్మ చిన్న.మబ్బు రామరాజు.మాజీ కౌన్సిలర్ అభ్యర్థి పోలా ప్రవీణ్ కుమార్. మైనార్టీ నాయకులు షాకేర్ లతో కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముమ్మర ప్రచారం చేపట్టారు. ముఖ్యంగా ఇంద్రానగర్ కాలనీలో ఎక్కడెక్కడ ఏ సమస్యలు ఉన్నాయి. సి.సి.రోడ్లు మురికి కాలువలు ఏక్కడ వెయ్యాలో అలాగే ఇందిరమ్మ ఇల్లు రాని వాళ్ళని కలిసి మాట్లాడి తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. 20 వార్డులో మురికి కాల్వ పనులను పరిశీలించడం జరిగింది. కాలనీవాసులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో మాట్లాడి తక్షణమే త్వరలో పనులు ప్రారంభం అయ్యేలా చూస్తానని చెప్పడం జరిగింది.వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని మన ప్రాంత ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండడం మన అదృష్టమని కల్వకుర్తి నియోజకవర్గం లోని అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో మాట్లాడి అన్ని వార్డులలో అభివృద్ధి పనులు శరవేగంగా జరిగే విధంగా చూస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.యువకులు తదితరులు పాల్గొన్నారు

అంబేద్కర్ నగర్,సుభాష్ నగర్‌లో
## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం

**బృంగి ఆనంద్ కుమార్.**



కల్వకుర్తి. జనవరి 14. తరంగాలు ప్రతినిధి
కల్వకుర్తి మున్సిపాలి పట్టణంలోని ఏడో వార్డులో బృంగి ఆనంద్ కుమార్ పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి గృహ నిర్మాణం కొరకు వారికి భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది ఏడవ వార్డులో ఇప్పటివరకు దాదాపుగా 60 ఇండ్ల వరకు మంజూరు చేయించి ప్రతి ఒక్కరికి బిల్లులు పడే విధంగా చూస్తూ ఇంకా 100 మంది అయినా సరే ఇల్లు కట్టుకుంటాము అంటే వారికి కూడా ఇండ్లు ఇప్పించడానికి హామీ ఇవ్వడం జరిగింది. బృంగి ఆనంద్ కుమార్ వెంట మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు , చిన్నరామిరెడ్డి, రావుల చెన్నకేశవులు, ఏనుగొండ నరేందర్, సంతు యాదవ్, రావుల శ్రీనివాసులు, కనుక వెంకటయ్య రాము,వేణు, అంజన్ కుమార్, పంబల చంద్రశేఖర్, చిన్న, దున్న జంగయ్య మరియు ఇందిరామ్మ ఇండ్ల లబ్ధిదారులు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# "మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి"

**కాంగ్రెస్ వైఫల్యాలు, మోసపూరిత హామీలను ఎండగట్టాలి.-పుర'పోరు'కు బీజేపీ కాషాయ సైన్యం రెడీ- జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు పిలుపు.**

కేసముద్రం , మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జనవరి. 14,తరంగాలు:పుర'పోరు'కు బీజేపీ కాషాయ సైన్యం రెడీ.. పార్టీ శ్రేణులకు బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు దిశానిర్దేశం, త్వరలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగనున్న నేపథ్యంలో మునిసిపాలిటి వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. అందులో భాగంగా కేసముద్రం మునిసిపల్ కేంద్రంలోని స్థానిక గణపతి మినీ ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షుడు ఉప్పునుతాల రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కేసముద్రం మున్సి పల్ ఎన్నికల సన్నాహక సమావేశం లో ముఖ్య అతిధిగ విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచిం చారు. పోటీచేసే అభ్యర్థులు తమ వార్డులో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి, పరిష్కారమే లక్ష్యంగా ముందుకుసాగాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులోఉంటూ , ప్రజల మెప్పు పొందే దిశగా కార్యాచరణతో పనిచేయాలన్నారు. ప్రజల బూత్ లెవల్ నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజల ఆశీర్వాదంతో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అజేయమైన శక్తిగా ఎదగాలని జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశావర్లు అన్నారు.ప్రతి మున్సిపాలిటికి ఒక క్లస్టర్గా తీసుకొని ఒక కన్వీనర్ నలుగురిని ఇన్చార్జులుగా నియమించాలని నిర్ణయించారు. వీరి ఆధ్వర్యంలోనే మున్సిపాలిటీ వార్డుల వారీగా సమస్యలు గుర్తించి, ప్రజల తరపున పోరాడాలని సూచించారు. వార్డు, స్థాయిలో పార్టలో చేరికలను తీవ్రతరం చేయాలని నిర్ణయించారు. అన్ని మున్సిపాలిటీల్లో ప్రతి వార్డు, నుంచి పార్టీ తరపున అభ్యర్థిని కచ్చితంగా నిలబెట్టాలని నిర్ణయించారు. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా, అడ్డదారులు తొక్కిన మహబూబాబాద్ జిల్లాలో వివిధ గ్రామ పంచాయతి లలో 5 సర్పంచ్, 12 ఉప సర్పంచ్ లు మరియు 70 పైచిలుకు వార్డులో బిజెపి మద్దతుదారులు గెలవడం జిల్లాలో మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి స్పష్టమైన సంకేతమని జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు చెప్పారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలోని అన్ని పురపాలికల్లో విజయకేతనం ఎగరవేసి బీజేపీ సత్తా చాటాలని ఆ పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం లో జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల నరసింహ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో గెలుపే అంతిమ లక్ష్యమని, గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలన స్ఫూర్తి తో ప్రజలు మెచ్చే స్థానిక పాలన అందించడమే బీజేపీ ప్రధాన ఉద్దేశమని అన్నారు.పంచాయతీ ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికలకు సర్వసన్నద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైందని ,కేసముద్రం నూతన మున్సిపాలిటీలో బీజేపీ కాషాయ



జెండా ఎగురేస్తం అని కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునుతాల రమేష్ ధీమా వ్యక్తం చేసారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన వికసిత్ భారత్ ,చేసున్న అభివృద్ధికి ఆకర్షితులై కట్టు కాల్వ తండాకు చెందిన బానోత్ రాము, విలేజ్ కేసముద్రం చెందిన గుండు దామోదర్ భారతీయ జనతా పార్టీలో చేరారు వీరిని జిల్లా అధ్యక్షుడు పార్టీ కండువా కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తుంపిల్ల శ్రీనివాస్, ఓలం శ్రీనివాస్, రామడుగు వెంకటాచారి, మైనారిటి మోర్చా జిల్లా నాయకులు మహమ్మద్ ఖాసిం , మండల ఉపాధ్యక్షురాలు నాగనబోయిన చంద్రకళ, లెంకలపల్లి శ్రీనివాస్, వెలిశాల సవీణ్, బచ్చు లక్ష్మీనారాయణ ,యువమోర్చ మండలనాయకులు సింగంశెట్టి మధు, చక్రధర్, బానోత్ సంపత్, బానోత్ రమేష్, , వీరభద్రా చారి, పొంగులేటి రవీందర్ రెడ్డి, మంగిశెట్టి నాగయ్య, ముదిరెడ్డి మురళి, పోలేపల్లి సంపత్ రెడ్డి, భాషాబోయిన కుమార్, వేముల సతీష్ రెడ్డి, బొద్దుల సతీష్, జంగిటి అనిల్, వల్లందాస్ నగేష్, తరాల చందు తదితరులు పాల్గొన్నారు

# సదస్సు విజయవంతం కొరకు బైక్ ర్యాలీ

**ఎర్రమళ్ళ శ్రీనివాస్**

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 14 తరంగాలు : ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి సుమారుగా 50 వెంచర్లు యందు ఉన్న ప్రధానమైన సమస్యలు రోడ్లు డ్రైనేజీ మిషన్ భగీరథ నీళ్లు కరెంటు స్తంభాలు వీటిని ఏర్పాటు చేసుకొనుట కొరకు, అదేవిధంగా మౌలిక వసతులైన రైతు బజార్లు, చిన్నపిల్లల పార్కులు, స్టేడియం, మినీ బస్టాండ్, వాకింగ్ ట్రాక్ లు , లైబ్రరీ, జిమ్ లను నెలకొల్పు కొనుట కొరకు అధికారులు మంత్రుల సహాయముతో వివిధ పనులు సాధించుట కొరకు ఉద్యోగస్తులు అందరూ కలిసి ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ సంఘం ఈటిపిడబ్ల్యూఎ ఏర్పాటు చేసుకున్నారు.ఈనెల 16వ తారీఖున ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సదస్సు విజయవంతం కొరకు రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర నుండి వివిధ కాలనీలు తిరుగుతూ సాయి గణేష్ నగర్ వరకు 200 మంది ఉద్యోగస్తులతో బైక్ ర్యాలీ చేయడం జరిగినది. అనంతరం సంఘ అధ్యక్షులు వై.విజయ్, ప్రధాన కార్యదర్శి ఎర్రమళ్ళ శ్రీనివాస్ మీడియా సమావేశం నందు మాట్లాడుతూ ఈ సదస్సుకు రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మాత్యులు, రామ సహాయం రఘురామ రెడ్డి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు వస్తున్నారని ఈ సదస్సును విజయవంతం చేయవలసిందిగా అన్ని రకాల ఉద్యోగస్తులను ఉద్యోగ సంఘ నాయకులను ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘ సభ్యులు ట్రెజరర్ మల్లయ్య అధ్యక్షులు



ఊడుగు వెంకటేశ్వర్లు అసోసియేట్ అధ్యక్షులు శోభన్ నాయక్ రాములు నాయక్, శంకర్, కిషన్ నాయక్, ప్రచార కార్యదర్శి పెరుమాళ్ళ పల్లి శ్రీనివాసులు, కార్యదర్శులు దేవయ్య సాయిబాబా ఉపాధ్యక్షులు వీరన్న, మధుకర్ రెడ్డి, గుంటి మల్లికార్జున్, కెసియా నాయక్, వెంగళరావు అమ్మ , జైపాల్, వెంకటరమణ, ఎస్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి చివరి ప్రయాణంలో తలకొరిచి పెట్టిన కూతురు

**అమీనాపురంలో హృదయ విదారక దృశ్యం**



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి ,జనవరి. 14, తరంగాలు: బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో అమీనాపురం గ్రామానికి చెందిన బడి బాలరాజు (47) అనారోగ్యంతో మంగళవారం రాత్రి హైదరాబాద్లో చికిత్స పొందుతూ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాలరాజు చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.కుటుంబానికి ఆయన అండగా నిలిచిన వ్యక్తి అకాలంగా కన్నుమూయడంతో భార్య మంజుల, కూతుళ్లు అనూష, శివానిలు శోకసంద్రంలో మునిగిపోయారు.కుమారుడు లేకపోవడంతో, తండ్రిపై ఉన్న అపారమైన ప్రేమతో పెద్ద కూతురు అనూష సంప్రదాయం ప్రకారం తండ్రికి తలకొరిపెట్టి అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన మృతదేహం వద్ద ఇద్దరు కూతుళ్లు, ఆయన భార్య రోదిస్తుండడం గ్రామస్తుల హృదయాలను తాకింది. బాలరాజు మృతి పట్ల గ్రామ పెద్దలు, బంధుమిత్రులు సంతాపం తెలియజేస్తూ, కుటుంబానికి ధైర్యం చెప్పేందుకు ముందుకు వచ్చారు. అమీనాపురంలో పలువురు ఆయన మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## కార్పొరేషన్ ఎన్నికల్లో మెజారిటీ కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక ఖాయం



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 14 తరంగాలు : తెలంగాణా రాష్ట్రం లో ఫిబ్రవరి నెలలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కొత్తగూడెం కార్పొరేషన్ లో మెజారిటీ కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మెన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం పాత పాల్వంచ లో జరిగిన ఎన్నికల ప్రచారాన్నీ కొత్వాల ప్రారంభించారు. విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన గోడ పత్రాలను ఆవిష్కరించారు.ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలన్ని ప్రజాభిమానంతో కొత్తగూడెం కార్పొరేషన్ లోని 60 డివిజన్ లలో మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించి మేయర్ పీఠం ఎక్కడం ఖాయం అన్నారు.అదే విధంగా పాల్వంచ లోని 27 డివిజన్ లలో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారన్నారు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా పని చేసి కాంగ్రెస్ గెలుపుకు కంకణం కట్టుకుని ప్రచారం గావించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వజ్జల రాము కొండూరి లక్ష్మణ్ బొందిల బాలు వెంకట కృష్ణ సంపత్ ధర్మరాజుల రమేష్ యాట రాఘవ యాట వినయ్ యాట నరసింహారావు పానుగంటి సాయి తదితరులు పాల్గొన్నారు.


## వైభవంగా శ్రీ గోదారంగనాధుల కళ్యాణ మహోత్సవం..

**హాజరైన మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్..**

కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి. 14, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ పరిధి అమీనాపురం గ్రామంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ గుద రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని దేవాలయ ప్రధాన అర్చకులు వినయ్ మిశ్రా ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, టీపీసీసీ ఓబీసీ సెల్ వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న, మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారు వెంకన్న, కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్,



ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, దేవస్థాన ధర్మకర్తలు ఓలం రాజేశ్వరరావు, కృష్ణమూర్తి, చిదిరాల వసంతరావు, తెరాల సమ్మయ్య, దేవాలయ కమిటీ బాధ్యులు ఓలం మురళి, కొయగూరి యాకూబ్ రెడ్డి, బచ్చు పరమేశ్వర్, బాణాల నాగరాజు, శ్రీ రాం సంతోష్, పోకల శ్రీనివాస్, కళ్యాం శ్రీనివాస్ రెడ్డి, సామ సుధాకర్ రెడ్డి, మహిళలు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



జఫర్గఢ్ ప్రతినిధి, జనవరి 14,(తరంగాలు): మండలం లోని తమ్మడ పల్లి జి గ్రామంలో శీతాకాలం దృష్టిలో పెట్టుకొని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకి దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేశామని లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మామిడాల పూర్ణ చందర్ అన్నారు ఇట్టి కార్యక్రమంలో సెక్రెటరీ అంచూరి యుగంధర్ ట్రెజరర్ మేరుగు బాలరాజు కార్యక్రమాన్ని కూరపాటి రాజు పంపిణీ కార్యక్రమం చేయగా లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు దాంశెట్టి సోమేశ్వర్ రొడ్డ రాజు ఎర్ర నరేష్. శ్రవణ్ కుమార్ చిట్టి మల్ల కృష్ణమూర్తి మరియు ఉప సర్పంచ్ ముక్కెర గంగరాజు ఎండి మునీర్ గాదే అంబేద్కర్ కాసర బోయిన రాజు మునిగే ఎల్ల స్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి చెక్ అందజేసిన ఎంఎల్ఏ కడియం

జఫర్ గడ్ ప్రతినిధి, జనవరి 14,(తరంగాలు): మండలం లోని షాపెల్లి గ్రామానికి చెందిన పడాల గౌరమ్మ శ్రీనివాస్ తల మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధప డుతూ నిమ్స్ ఆసుపత్రిలో గత వారం రోజులుగా చికిత్స పొందుతుండగా వారి వైద్యం నిమిత్తం స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరిని సంప్రదించగా వారు వెంటనే స్పందించి షాపెల్లి సర్పంచ్ తాళ్లపల్లి సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో 2,50,000 రూపాయల ఎల్ఓసి



అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో వారి బంధువులు బెల్లి చిరంజీవి గ్రామస్తులు ఉకంటి అనిల్ రెడ్డి పాల్గొనడం జరిగింది. అడగగానే తక్షణ వైద్య సహాయని గాను రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందించినందుకు గాను షాపెల్లి గ్రామస్తుల తరఫున స్టేషన్ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి కి సర్పంచ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.


# భక్తుల విశ్వాసానికి ప్రతీక ఐలోని మల్లన్న

## ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ





హన్మకొండ ప్రతినిధి, 14 జనవరి,తరంగాలు:భక్తుల విశ్వాసానికి ఐలోని మల్లన్న ప్రతీక అని మంత్రి కొండ సురేఖ అన్నారు.భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో ఉన్న ప్రసిద్ధ శైవక్షేత్రం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి కొండ సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావుతో కలిసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.బ్రహ్మోత్సవాలకు హాజరైన మంత్రి కొండ సురేఖకు ఆలయ అధికారులు పుష్పగుచ్ఛం అంద జేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మంత్రి, ఎమ్మెల్యేలకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారి ఆశీర్వచ నాలు అందజేసి, తీర్థ--ప్రసా దాలు సమర్పించారు.ఈ సందర్భం గా మంత్రి, ఎమ్మెల్యేలు బ్రహ్మో త్సవాల ఏర్పాట్లను పరిశీలించారు.



భక్తులకు తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, వైద్య సేవలు, భద్రత వంటి మౌలిక వసతులు సమృద్ధిగా అందుతున్నాయా లేదా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు.అలాగే ఐనవోలు జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్‌స్టాండ్‌ను మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు బస్సులో ప్రయాణించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూభోగి పర్వదినాన ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఐనవోలు ఆలయం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. దేవాలయాల అభివృద్ధి, బ్రహ్మో త్సవాలు, జాతరల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని స్పష్టం చేశారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. స్వామివారి కృపతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, శ్రేయస్సు, సుభిక్షం కలగాలని ఆకాంక్షించారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూభోగి పర్వదినం సందర్భంగా బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం అపారమైన ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందన్నారు. ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం తెలంగాణకే కాక దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన ప్రాచీన శైవక్షేత్రమని తెలిపారు.

ఆలయ కమిటీ, దేవాదాయ శాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. భోగి పండుగ పాత కష్టాలను విడిచిపెట్టి కొత్త ఆశలతో ముందుకు సాగాలనే సందేశాన్ని ఇస్తుందన్నారు. స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుభిక్షం కలగాలని, వర్ధన్నపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, ఆలయ కమిటీ ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఆలయ ఈవో సుధాకర్, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



---

### ఇంటి కట్టడాల ఆక్రమణకు గురవుతున్న
## 19వ డివిజన్ 22వ డివిజన్ మధ్య 6 వ రోడ్డు




ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 14 తరంగాలు : ఖమ్మం సంబాని నగర్ , అల్లిపురం రోడ్డు వరకు ఉన్న 22వ డివిజన్ 19 డివిజన్ మధ్య ఆరో నెంబర్ రోడ్డు ఇల్లు కట్టుకొనుటకు ఆక్రణకు గురవుతా ఉంది. ఎన్నిసార్లు మున్సిపాలిటీ అధికారులకు కంప్లైంట్ చేసిన గాని ఎవరు పట్టించుకోని దిక్కు లేకుండా పోయింది. 30 అడుగులు ఉండవలసిన రోడ్డు కనీసం 5 అడుగులు కూడా లేకపోవడం ఆ రోడ్డు లో ఉంటున్న ప్రజలకు కనీసం రెండు చక్రాల వాహనం కూడా ఇంటి లోపలికి వెళ్లడానికి చాలా కష్టతరమైపోతుంది. ఇదే విషయమై ఎన్నిసార్లు అధికారులకు కంప్లైంట్ చేసిన గాని పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. లేకుండా పోయింది. ఈ ఆక్రమణలు ఆపండి బాబు అని ఎన్నిసార్లు ఆ ప్రజలు మొత్తుకున్నా గాని ఇంతవరకు ఎవరు ఆపలేకపోతున్నారు, కట్టడాలు అలాగే జరుగుతున్నాయని అక్కడ ఉన్న ప్రజలు తమ గోడు వెళ్లబుచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ మున్సిపాలిటీ అధికారులు పట్టించుకుని కట్టడాలు ఆపాలని, కట్టిన కట్టడాల అవసరమైతే కూల్చే ప్రయత్నం చేయాలని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బాధిత కుటుంబాలకు బండి సుధాకర్ గౌడ్ పరామర్శ,ఆర్థిక సహాయం

ఐనవోలు, జనవరి 14,తరంగాలు : బాధిత కుటుంబ సభ్యులను టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు.ఐనవోలు మండలం పంతిని గ్రామంలోని కళ్లెపు శ్రీకాంత్, నస్కూరి బుచ్చమ్మ,సుల్తాన్ సారయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిపిసిసి అధికార ప్రతినిధి,స్పోక్ పర్సన్ బండి సుధాకర్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. బండి సుధాకర్ గౌడ్ తో పాటు ఈ కార్యక్రమంలో బండి మహేందర్ మాజీ ఉపసర్పంచ్, బండి రమేష్, బరిగల



స్వామి, బండి శ్రీను( కంకర), సమ్మెట రాజు, దంసాని రాము, వడిచర్ల సుమను, గద్దల బాబు, జన్ను అఖిలు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 17 న సాయుధ పోరాట అమరుల సంస్మరణ సభ

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 14 తరంగాలు : తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ అమరులు మచ్చా వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తి ల 77వ సంస్మరణ సభ ఈనెల 17న నిర్వహిస్తున్నట్లు ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు మచ్చా విద్యాసాగర్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం సమ సమాజ నిర్మాణం కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 1949 జనవరి 17న ఆనాడు నెహ్రూ సైన్యం కాల్చి చంపారని, ఈ పోరాటంలో మచ్చా వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తి లు అమరులు అయ్యారని తెలిపారు. వారి జ్ఞాపకార్థం 77వ సంస్మరణ సభ ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామంలో ఉదయం 9 గంటలకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న




నాగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ త రాష్ట్ర కార్యదర్శి పోటురంగారావు ,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఏపీ అధికార ప్రతినిధి ఐఫ్ టు ప్రసాద్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు మచ్చ సూర్యనారాయణ , చావా రమేష్, దురుసోజు రమేష్ తో పాటు అనేకమంది అతిధులు హాజరవుతున్నట్లు వెల్లడించారు. ఎన్ తిర్మల్ చే రచించిన మచ్చ వీరయ్య జీవిత చరిత్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. గోకనపల్లిలో జరిగే సంస్మరణ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ విలేకరుల సమావేశంలో మోడెం వెంకన్న, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు మచ్చ సూర్యనారాయణ, అడ్వకేట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### డ్రోన్ కెమెరాల సహాయంతో కోడి
## పందేల స్థావరాలపై పోలీసుల దాడులు

**సత్తుపల్లి సిఐ శ్రీహరి**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 14 తరంగాలు : ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు కోడి పందేల పై ప్రత్యేక దృష్టి సారిస్తూ, డ్రోన్ల సహాయం (డ్రోన్ సర్వే లెన్స్)తో కోడి పందేలు జరుగుతున్న స్థావరాలను గుర్తించడంలో ఖమ్మం జిల్లా పోలీసులు నిమగ్నమ య్యారు. సత్తుపల్లి సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్ల నిఘా బృందాలు దాడులు నిర్వహించి కోడి పందేలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. ు అరికట్టడానికి, నిఘా పెంచి, నిందితులను పట్టుకోవడానికిడ్రోన్ కెమెరాలను ఉపయోగించి కెమెరాల ను ఎగురవేసి, కోడి పందేలు జరుగుతున్న ప్రాంతాలను, జనసమూహా ల ను, పందేల రాయుళ్ల ను గుర్తించడం సులభమవుతోంద ని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి తెలిపారు. చట్టాన్ని అమలు చేయడం: కోడి పందేలు, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడం, శాంతిభద్రతలను కాపాడటం పోలీసుల లక్ష్యంగా డ్రోన్ల ద్వారా సమాచారం సేకరించి, దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు.







# ఘనంగా జరిగిన ఖమ్మం గ్రేస్ పాస్టర్స్ ఫెలోషిప్





ముఖ్య అతిథులుగా రెవ:బిషప్ :జాన్సన్, రాజమండ్రి

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 14 తరంగాలు : ఖమ్మం గ్రేస్ పాస్టర్స్ ఫెలోషిప్ ముస్తఫా నగర్ లో ఉన్న సెయింట్ పాల్ చర్చ్ రైట్ : రెవరెండ్ : బిషప్, ఖమ్మం గ్రేస్ పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ సిల్వరాజ్ చర్చిలో 60 మంది సేవకులు ,సేవకురాళ్లతో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ బి.ఆదాము అధ్యక్షత వహించగా ఈ సహవాస కూడికకు రాజమండ్రి నుండి బిషప్ : జాన్సన్ పాల్గొని మాట్లాడుతూ.... దేవుని సేవకులు అంటే ప్రపంచాన్ని శాసించే అధికారం సేవకులకు మాత్రమే దేవుడు అధికారాన్ని ఇచ్చాడని, సేవకులు దేవుని సేవలో కష్టపడి పని చేయాలని, ఉద్యోగాలు కన్నా రిటైర్మెంట్ ఉంటుంది కానీ దేవుని సేవకునికి రిటైర్మెంట్ ఉండదని, మీరు ఎంత ఘనంగా దేవుని పరిచర్య చేస్తే అంత ఘనంగా మీరు దీవించబడతార ని, దేవుని పరిచర్య భారం మీ మీద ఉందని, పరిచర్యలో అందరూ సహోదరులుగా కలిసి పని చేయాలని, మనం రక్షింపబడ్డామని , మనం కూడా అనేకులకు రక్షణను అందించాలని, సేవ విషయంలో గానీ సువార్త పరిచర్య విషయంలో గాని భయపడే అవసరం లేదని, సేవకుడు సేవ చావా అనే నినాదంతో ముందుకు వెళ్లాలని ఖమ్మం గ్రేస్ పాస్టర్ ఫెలోషిప్ లో ఉన్న సేవకులను సేవకురాళ్ళ ను సేవలో,సువార్తలో బలపరిచే మాటలు అందించారు. అనంతరం ప్రేమతో తెచ్చిన బహుమతులు సేవకులకు సేవకురాలకు ఫెలోషిప్ ఫౌండర్ పాస్టర్ బి.రమేష్ పాల్, చీఫ్ అడ్వైజర్ పాస్టర్ గ్యార ప్రకాష్ రావు, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ బి.ఆదామ్, పాస్టర్ కె.యోహాను, పాస్టర్ జి. యోహాను, పాస్టర్ బి.పీటర్ సన్, పాస్టర్ సత్యలాల్, పాస్టర్ అబ్రహాం, పాస్టర్ పి.మోషే బాబురావు,పాస్టర్ సిహెచ్. శుభసందేశ్, పాస్టర్ ఏలీయా తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ
సంక్రాంతి
మరియు కనుమ
శుభాకాంక్షలు
బండి సుధాకర్ గౌడ్
టీపీసీసీ అధికార ప్రతినిధి


వర్ధన్నపేట మండల
ప్రజలందరికీ
సంక్రాంతి
శుభాకాంక్షలు
ఎద్దు సత్యనారాయణ
మండల కాంగ్రెస్ అధ్యక్షులు వర్ధన్నపేట
అబ్బిడి రాజిరెడ్డి
బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వర్ధన్నపేట
పోశాల వెంకన్న గౌడ్
జిల్లా కాంగ్రెస్ నాయకులు